
# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 04 / సంచిక : 09 / ఏప్రియల్ - 2017 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం


## శిశు స్వస్థతా లక్ష్యాల సాధనలో కీలక ముందడుగు

### నెల్లూరు వైద్య, ఆరోగ్య రంగంలో అద్భుత ఆవిష్కారం

**నేటి ఆధునిక సమాజంలో రకరకాల సమస్యలతో పుట్టే శిశువులు చాలా మందే ఉంటారు... అదే సమయంలో నాణ్యమైన వైద్యసేవలు అందరికి అందుబాటులోకి రాని వైపరిత్యంతో ఎంతో మంది శిశువులు తల్లిదండ్రులకు దూరమౌతున్నారు. చాపకింద నీరులా చొచ్చుకు పోతున్న వ్యాధుల తీవ్రతను నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోనే ఏకైక నియోనెటాలజిస్ట్ (పురిటి శిశువుల) వైద్య నిపుణుని సంరక్షణలో పురిటి బిడ్డల ఆరోగ్యసేవలపై మరో ముందడుగు వేసిన నారాయణ హాస్పిటల్. నవమాసాలు మోసి జన్మనిచ్చేతరుణంలోనే శిశువులకు సంక్రమించే గుండె వ్యాధులు, నెలతక్కువ జననం సరియైన బరువులేకపోవుట, కాలేయ సంబంధిత వ్యాధులు శరీరం నీలం రంగులో మారుట ఇలా వారిలో జనించే అనేక సమస్యలకు అద్భుత వైద్యసేవలు అందిస్తుంది తల్లిదండ్రులకే కాదు ఆత్మీయుల మదిలో కూడా ఆనందం నింపుతుంది నారాయణ నియోనెటాలజి చిన్నపిల్లల విభాగం.**





**Dr. GOKUL KRISHNAN**
M.D.D.M., Neonatalogist
(పురిటి శిశువుల ప్రత్యేక వైద్యులు)
Narayana Hospital

నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లోని ఐసియూ (ఎన్.ఐ.సి.యూ) విభాగం అత్యంత ఆధునిక పరికరములతో కూడిన 40 పడకల పురిటి పిల్లల ఐసియూ (ఎన్.ఐ.సి.యూ) నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు జిల్లాల్లో మొట్టమొదటిది. ఇందులో పురిటి పిల్లలకు సంబంధించిన ఇంక్యూబేటర్స్, అడ్వాన్స్‌డ్ వెంటిలేటర్స్, ఫోటోథెరపి మరియు సి-పాప్ పరికరములు కలవు. పురిటి పిల్లలకు సంబంధించిన నియోనటాలజిలో డి.ఎమ్ చేసిన ఆంధ్రప్రదేశ్‌లో మొట్ట మొదటి



నియోనటాలజిస్ట్ డా॥ గోకుల్ కృష్ణన్ ఎం.డి. డి.ఎం (ఐ.సిహెచ్. చెన్నై) ఆధ్వర్యంలో పోస్ట్‌గ్రాడ్యేట్స్‌తో మరియు సుశిక్షుతులైన, నిష్ణాతులైన ఇతర సిబ్బంది ఎన్.ఐ.సి.యూలో 24×7 సేవలు అందిస్తున్నారు.

ఇప్పటికే ఈ ఎన్.ఐ.సి.యూ నందు చాలా మంది బరువు తక్కువ 1000 గ్రా॥ లోపు పిల్లలు సేవలు పొంది బరువు పెరిగి ఆరోగ్యంగా డిశ్చార్జి అయినారు.

ఇప్పటిదాకా ఇలాంటి సమస్యలు ఉన్న పిల్లలు ఈ చుట్టు పక్కల ప్రాంతాల నుంచి చైన్నైలోని వివిధ ప్రవేటు హాస్పిటల్స్‌కు వెళ్లి అక్కడ ఎంతో ఖర్చు పెట్టి వైద్యం చేయించుకునే వారు. కానీ ఎక్కువ సందర్భాల్లో చెన్నై వెళ్లేందుకు ఎక్కువ సమయం తీసుకోవడంతో చివరి దశలో అక్కడికి చేరుకుని సరైన చికిత్స లభించక ఇబ్బంది పడుచున్నారు. కానీ ఇపుడు మనకు ఎంతో చేరువలో ఉన్న నారాయణ హాస్పిటల్ నందు పురిటి పిల్లలకు సంబంధించి ఎటువంటి క్లిష్టమైన సమస్య ఉన్నా చికిత్స అందించేందుకు అత్యాధునిక వైద్య పరికరాలకు తోడు నిష్ణాతులైన వైద్య బృందం అందుబాటులో ఉంది. నారాయణ మాతృ సేవా పథకం ద్వారా హాస్పిటల్‌లో చేరి కాన్పు చేయించుకున్న వారికి ఉచితంగా సేవలు అందిస్తున్నారు, అలాగే ఎన్.టి.ఆర్. ఆరోగ్య సేవా పథకం మరియు అన్ని రకాల ఇన్సూరెన్స్ సదుపాయాల సౌకర్యం కూడా కలదు.

**పురిటి పిల్లలు అనగా పుట్టిన నెలలోపు పిల్లలు వీరికి వచ్చే సమస్యలకు ఇక్కడి ఎన్.ఐ.సి.యూలో లభించు ప్రత్యేక సేవలు :**

- 34 వారముల కంటే ముందే పుట్టిన పిల్లలకు
- 1800 గ్రాముల కంటే తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు
- ఉమ్మనీరు త్రాగిన పిల్లలు
- పుట్టిన వెంటనే శ్వాస తీసుకోని పిల్లలు, కదలికలేని పిల్లలు, Apgar Score < 4 ఉన్న పిల్లలు
- పుట్టిన వెంటనే శ్వాస వేగంగా తీసుకుంటూ, ఎగ శ్వాస వస్తున్న పిల్లలు
- చర్మం రంగు నీలంగా లేదా పాలిపోయి నట్లున్న పిల్లలు
- మొదటి 48-72 గంటల్లోపు జ్వరం వచ్చిన పిల్లలు
- పాలు తీసుకున్న ప్రతిసారీ మొత్తం వాంతి చేసుకుంటున్న పిల్లలు
- కడుపు బాగా ఉబ్బి ఉన్న పిల్లలు
- ఫిట్స్ వచ్చిన పిల్లలు




2వ పేజీలో న్యూరోసర్జరీ విభాగంలో ప్రపంచస్థాయి ప్రమాణాలు
3వ పేజీలో ఎండోక్రైన్‌ను ఎదుర్కొనే సూచనలు సలహాలు
4వ పేజీలో శ్వాస కోశ ఇబ్బందులు సరళమైన మార్గాలు
5వ పేజీలో నరముల వ్యాధి నియంత్రణ సూచనలు నీ రీప్లేస్‌మెంట్ చికిత్సలపై అపోహల నివృత్తి
6వ పేజీలో వైద్యాచార్య సంక్షిప్త సమాచారం

# నారాయణ హాస్పిటల్ న్యూరోసర్జరీ విభాగంలో అత్యాధునిక ప్రపంచస్థాయి వైద్య పరికరాలతో శస్త్రచికిత్సలు

- వెన్నుపూస మరియు మెదడు సంబంధిత సమస్యలకు ఉచిత చికిత్సా శిబిరం
- డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవా, తెల్లరేషన్‌కార్డు మరియు ఇన్స్యూరెన్స్ కలిగిన వారికి క్యాష్‌లెస్ సదుపాయం

**నారాయణ హాస్పిటల్స్, నెల్లూరు న్యూరోసర్జరీ విభాగంలో అత్యాధునిక ప్రపంచస్థాయి వైద్య పరికరాలతో మెదడు, వెన్నుపూసకు సంబంధించిన, క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.**




ప్రముఖ న్యూరోసర్జన్ డా॥ సాయి కిరణ్ మాట్లాడుతూ "నారాయణ న్యూరో సర్జరీ విభాగంలో ఇండో సైయనిన్ గ్రీన్ వీడియో యాంజియో గ్రఫీ సదుపాయం కలిగిన అధునాతన ఆపరేటివ్ మైక్రోస్కోప్ (Leica OH6), న్యూరో నావిగేషన్ సిస్టమ్ (Medtronic S7), ఇన్‌ట్రాఆపరేటివ్ న్యూరో ఫిజియలాజికల్ మానిటర్ (Medtronic NIM Eclipse), ఇన్‌ట్రాఆపరేటివ్ అల్ట్రాసౌండ్ (Hitachi, Prosound Alpha7), CUSA (Soering Sonoca 300), స్కల్‌బేస్ & వెంట్రిక్యులార్ ఎండోస్కోపిక్ సిస్టమ్ (Karl Storz), డాప్లర్ వంటి ప్రపంచస్థాయి వైద్య పరికరాలతో ఇంట్రా క్రేనియల్ ఎన్యురిజమ్, స్కల్‌బేస్ ట్యూమర్స్, సి.వి జంక్షన్ యనామలీస్ వంటి క్లిష్టమైన సమస్యలకు శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నాము. ఈ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం వెనుక నిష్ణాతులైన మరియు అనుభవజ్ఞులైన న్యూరోసర్జరీ డాక్టర్ల బృందం (డా॥ సాయి కిరణ్, డా॥ అమిత్ అగర్వాల్, డా॥ వి.వి. కిరణ్‌కుమార్, డా॥ లక్ష్మీనాధ్) మరియు అనస్థీషియా డాక్టర్ల బృందం (డా॥ నరసింహారెడ్డి, డా॥ అనిల్) కృషిఉంది."

హాస్పిటల్ ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్, సిఈఓ డా॥ విజయమోహన్ రెడ్డి లు మాట్లాడుతూ ఇటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవా పథకం ద్వారా ఉచితంగా నిర్వహిస్తున్నామని, ఇలాంటి ప్రపంచ స్థాయి వైద్యసేవలు నెల్లూరు మరియు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు అందించాలన్న సంకల్పంతో వెన్నుపూస మరియు మెదడు సంబంధిత సమస్యలకు ఉచిత చికిత్సా శిబిరంను **24-04-2017 నుండి 29-04-2017 వరకు (ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ వరకు)** నారాయణ సూపర్ స్పెషాలిటీ బిల్డింగ్ 1వ అంతస్తులోని న్యూరోసర్జరీ విభాగం నందు నిర్వహిస్తున్నామని, ఈ శిబిరంలో తల మరియు వెన్నుముక గాయాలు, తలనొప్పి, మెడ మరియు నడుము నొప్పి, మెదడు వెన్నులో కణతులు వంటి మెదడు వెన్నుపూస నరాలకు సంబంధించిన అన్ని సమస్యలకు న్యూరో సర్జన్లతో ఉచిత కన్సల్టేషన్, డాక్టర్ గారిచే నిర్దేశించబడిన అన్ని రకాల పరీక్షలపై ప్రత్యేక రాయితీ ఇస్తున్నామని, డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవా, తెల్లరేషన్‌కార్డు మరియు ఇన్స్యూరెన్స్ కలిగిన వారికి క్యాష్‌లెస్ సదుపాయం కలదని, ఇతర వివరములు మరియు ముందస్తు పేరు నమోదు కొరకు 7331170064, 7331168830 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఏజీఎం భాస్కర్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# థైరాయిడ్ వ్యాధికి ప్రత్యేక ప్యాకేజి

- నారాయణ స్పెషాలిటి క్లినిక్ (పొగతోట) అందిస్తున్న ప్రత్యేక వేసవి ప్యాకేజి



నారయణ స్పెషాలిటి క్లినిక్స్ మరియు దయాగ్నస్టిక్ సెంటర్ పొగతోటవారు షుగర్ వ్యాధిగ్రస్తులకు మరియు థైరాయిడ్ సమస్యలు కలవారికి ఈ వేసవి ప్రత్యేక ప్యాకేజిని అందిస్తున్నారు. రూ॥350/- విలువగల పరీక్షలు (FBS, PPBS, యూరిన్ షుగర్, ప్రొటీన్) కేవలం రూ॥50/- లకే మరియు రూ॥600/- విలువగల థైరాయిడ్ పరీక్షలు (T3, T4, TSH) కేవలం రూ॥350/- లకే అందిస్తున్నారు. ఈ ప్యాకేజిలో తక్కువ ధరలకే అన్ని పరీక్షలు చేయడమే కాకుండా ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డా॥ వి. మహేష్ గారితో ఉచిత కన్సల్టేషన్ కూడా పొందగలరు.

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మరియు అత్యాధునిక పరికరాలు, ఆధునిక పద్ధతుల ద్వారా పరీక్షలు అన్నింటికంటే ముఖ్యంగా అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన పరీక్షలు చేయడం జరుగుతుందని, అనుభవజ్ఞులైన డాక్టర్లచే నాణ్యమైన, ఖచ్చితమైన, నమ్మకమైన రిపోర్టు ఇవ్వడం జరుగుతుందని నారాయణ హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాం సతీష్ గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నారాయణ స్పెషాలిటి క్లినిక్ యూనిట్ హెడ్ శ్రీ మహేందర్ రెడ్డి మరియు డా॥ కిరణ్‌లు పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని నెల్లూరు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని శ్రీ మహేందర్ రెడ్డి తెలిపారు.

# సర్జరీ ద్వారా సరైన ఆకృతి... సరళమైన శ్వాస



Dr. G. RAMESH BABU
E.N.T. Specialist
Narayana Hospital

నెల్లూరు జిల్లా, వింజమూరుకు చెందిన ఎం.శ్రీనివాసులు(25) యువకుడు తనకు ముక్కు పూర్తిగా కుడివైపునకు వంకరగా ఉండటంతోపాటు అదే కుడి వైపు ముక్కు నుంచి గాలి కూడా రావడం లేదనే సమస్యతో నారాయణ హాస్పిటల్ లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్స విభాగంలో సంప్రదించాడు.



ఆపరేషన్ ముందు



ఆపరేషన్ తరువాత

చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ జి. రమేష్‌బాబు పేషంట్‌కు అవసరమైన పరీక్షలు నిర్వహించగా ఎండోస్కోపి మరియు సీటీస్కాన్ ద్వారా నిసితంగా పరిశీలించి పుట్టుక నుంచి ముక్కు ఎముకల పెరుగుదలలోని అసమానతల వలన వచ్చిందని గ్రహించారు. డాక్టరు గారు ఆ ముక్కు వంకరను సరిచేస్తూ గాలి బాగా వచ్చే విధంగానే కాకుండా పూర్తిగా కుడివైపునకు ఉన్న ముక్కును "SEPTO RHINO PLASTY" అనే అధునాతన శస్త్రచికిత్స పద్ధతి ద్వారా ముక్కు మధ్యకు సరిచేస్తూ తనకు చక్కటి రూపానికి వచ్చే విధంగా శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.

ఆపరేషన్ అనంతరం శ్రీనివాసులు తనకు ముక్కు ద్వారా గాలి బాగా రావడంతోపాటు తనకు అందవికారంగా కుడివైపునకు ఉన్న ముక్కును మధ్యకు చక్కగా సరిచేసినందుకు డాక్టరు రమేష్‌బాబుకు నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపాడు.

నారాయణ హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ శస్త్రచికిత్సలను అధునాతన పద్ధతుల ద్వారా విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు డా॥ జి. రమేష్ బాబును అభినందించారు. అలాగే పేషంట్‌కి ఎటువంటి ఖర్చులేకుండా నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించామని, మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ మేనేజ్‌మెంట్ లక్ష్యమని ఇందుకు గాను ఎంతో ఖర్చుతో కూడుకున్న వైద్య పరికరాలను సైతం తమకు అందుబాటులో ఉంచుతున్నారని, ఇది ఈ ప్రాంతవాసుల అదృష్టమని తెలిపారు.

# మనసులో మాట



Dr. SRIRAM SATISH
Incharge Medical
Superintendent
Narayana Hospital

"అందరికి ఆరోగ్యం" అందుబాటులో వుండాలి అనే నినాదంతో ఏ ఆరోగ్య సమస్యఎదురైనా అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక పరిజ్ఞానం కలిగిన ఉపకారణాలతో నాణ్యమైన వైద్యసేవలు అందిస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపుతుంది నారాయణ హాస్పిటల్. 25కు పైగా స్పెషాలిటి మరియు సూపర్ స్పెషాలిటీ విభాగాలతో ప్రజాదరణ పొందిన వైద్య నిపుణులు, తక్షణం స్పందించే నర్సింగ్ సేవల ద్వారా అనేక ఆరోగ్య సమస్యలతో వచ్చిన పేషంట్లు సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా తిరిగి వెలుతున్నారు. జిల్లా నలుమూలల ఉచిత వైద్యశిబిరాలు, ఆరోగ్యం ప్రాంతీయ హెల్త్‌కేర్ సెంటర్లు నెలకొల్పి, శస్త్ర చికిత్సలు ఆరోగ్యంపట్ల పూర్తి అవగాహన కల్పిస్తూ అవసరమైన వారికి ఉచిత రవాణా కల్పించి సంబంధిత విభాగాలద్వారా పూర్తి వైద్య అందిస్తుంది.

**ప్రత్యేక గుర్తింపు... ప్రజలే కాదు ప్రభుత్వం కూడా గుర్తించింది**

ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటిస్తూ పలు రకాల ఆరోగ్య సమస్యలను, అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి వైద్య రంగంలో విశిష్టమైన NAC సంస్థ వారిచే "A" Grade ప్రత్యేక గుర్తింపు పొందింది. ఆదేస్థాయి ప్రమాణాలు పాటిస్తున్న వైద్యపరీక్షల లాబొరేటరీలకు కూడా NABL వారి గుర్తింపు పొందడం రాష్ట్ర స్థాయిలోకెల్లా ఇదే ప్రథమం. రాష్ట్రస్థాయిలో నారాయణ హాస్పిటల్ అందుకున్న అద్భుత గౌరవం.

# ఎండోక్రైన్ థైరాయిడ్ సమస్యను ఎదుర్కోండి ధీటుగా

థైరాయిడ్‌తో దిగులా!



Thyroid problems in females



Dr. SUNANDA
Asst. Professor
Endocrinology
Narayana Hospital

నెలసరి సరిగ్గా రాకపోతే... థైరాయిడ్ ఉందేమో అన్న సందేహం. పెళ్లయి ఏళ్లు గడుస్తున్నా పిల్లలు పుట్టకపోతే... వైద్యులు సూచించే పరీక్షల్లో థైరాయిడ్ పేరు ఉంటుంది. విపరీతంగా బరువు పెరుగుతున్నా కలిగే భయం... థైరాయిడ్. ఇన్ని రకాలుగా ప్రభావం చూపే ఈ సమస్యకు సంబంధించిన కారణాలూ, నివారణ మార్గాలపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరం. పదేళ్ల క్రితం థైరాయిడ్ సమస్య కేవలం మూడు శాతం మందిలో ఉండేది. ఇప్పుడు అది ఇరవై శాతం కన్నా ఎక్కువనే చెప్పాలి. ఇదిలా ఉండగా థైరాయిడ్‌తో బాధపడే వాళ్లలో ఎక్కువ మంది మహిళలే అని చాలా అధ్యయనాలు స్పష్టం చేశాయి. 'థైరాయిడ్‌లో మార్పుల వల్ల సమస్యలు తలెత్తుతాయి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి' అంటూ సూచించాయి. థైరాయిడ్ అనేది ఎండోక్రైన్ గ్రంధి. ఇది గొంతు దగ్గర ఉంటుంది. దీన్నుంచి థైరాయిడ్ హార్మోను విడుదల అవుతుంది. ఇది విడుదల కావడానికి ముందు మెదడు నుంచి థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోను (టి.ఎస్.హెచ్) విడుదలై ఈ గ్రంధిని ఉత్తేజితం చేస్తుంది. అప్పుడే హార్మోను విడుదల అవుతుంది. ఈ ప్రక్రియ అంతా సజావుగా సాగడానికి అయోడిన్ ఖనిజం కీలక పాత్ర వహిస్తుంది. ఎప్పుడైతే ఆ ఖనిజం శరీరానికి తక్కువగా అందుతుందో థైరాయిడ్ హార్మోను పనితీరులో మార్పులు మొదలలవుతాయి. అలాగే కొన్నిసార్లు పిట్యూటరీ గ్రంధి, హైపోథాలమస్ పనితీరులో లోపం ఉన్నా కూడా ఈ సమస్య రావచ్చు. మరికొన్నిసార్లు శారీరక, మానసిక ఒత్తిడి కూడా థైరాయిడ్ పనితీరులో మార్పు తెస్తుంది.

రెండు రకాలుగా సమస్య...

థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా విడుదల అయినప్పుడే శరీరంలో ప్రతి కణం సరిగ్గా పనిచేసి, జీవక్రియ పనితీరు బాగుంటుంది. ఆ హార్మోను విడుదలలో ఇబ్బందైతే సమతుల్యత లోపిస్తుంది. అప్పుడే సమస్యలు తప్పవు. సాధారణంగా ఇది రెండు రకాలుగా ఇబ్బందికి లోనుచేస్తుంది. థైరాయిడ్ గ్రంధి పనితీరు విపరీతంగా పెరిగినప్పుడు దాన్ని హైపర్ థైరాయిడిజం అంటాం. తక్కువగా పనిచేస్తున్నప్పుడు హైపో థైరాయిడిజంగా పరిగణిస్తాం. చాలా మందిలో కనిపించేది హైపో థైరాయిడిజమే. ఈ రెండికీ కొన్ని రకాల లక్షణాలుంటాయి.

హైపర్ అయితే: థైరాయిడ్ హార్మోను ఎక్కువగా విడుదల అవుతుంది. టీ3, టీ4 హార్మోన్లు ఎక్కువగా విడుదలై, టీఎస్‌హెచ్ తగ్గిపోతుంది, దాంతో జీవక్రియల పనితీరు వేగం పెరుగుతుంది. గుండె దడ, బరువు తగ్గిపోవడం, అకారణంగా చెమటలు పట్టడం, పేగుల కదలిక ఎక్కువగా జరిగి విరేచనాలు కావడం, కనుగుడ్లు బయటకు వచ్చినట్లు కనిపించడం లాంటి సమస్యలు ఎదురవుతాయి.

హైపో లక్షణాలివి : ఈ పరిస్థితిలో థైరాయిడ్ హార్మోను తక్కువగా విడుదలవుతుంది. టీ3, టీ4 హార్మోన్లు తగ్గుతాయి. టీఎస్‌హెచ్ పెరుగుతుంది. ఈ మార్పుతో అనారోగ్య సమస్యలూ మొదలవుతాయి. ఓసారి థైరాయిడ్ గ్రంధి ఇన్‌ఫెక్షన్ ఓ కారణం. కొన్నిసార్లు ఈ సమస్య వంశపారంపర్యంగా రావచ్చు. ఎక్కువగా ప్రసవానంతరం కూడా రావచ్చు. ఈ మార్పులతో జీవక్రియ పనితీరు మందగిస్తుంది. దాంతో స్తబ్దంగా, నీరసంగా కనిపిస్తాం. శరీరంలో చురుకుదనం తగ్గుతుంది. బరువు పెరిగిపోతారు. చుట్టూ ఉన్నవారికి చెమటలు పడుతుంటే ఈ సమస్య ఉన్నవారికి మాత్రం చలిగా అనిపిస్తుంది. వీటన్నింటితోపాటు మలబద్ధకం, గుండె కొట్టుకునే వేగం తగ్గడం, విపరీతంగా ఒళ్లునొప్పులూ, గోళ్లు కూడా విరిగిపోయినట్లు కనిపించడం, డిప్రెషన్, పిల్లలు కలగకపోవడం, రక్తహీనత, నెలసరి సమయంలో రక్తస్రావం ఎక్కువ కావడం లాంటి మార్పులూ కనిపిస్తాయి. కొందరిలో కను రెప్పలు ఉబికిపోతాయి. గొంతు కూడా బొంగురుపోతుంది, ముఖం ఉబ్బినట్లు కనిపిస్తుంది, చర్మం కూడా పచ్చ రంగులో ఉంటుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తోంటే థైరాయిడ్ సమస్య కారణమా అన్నది పరీక్ష చేయించుకోవాలి.

హార్మోను సమతుల్యత లోపిస్తే...

పై లక్షణాలు కనిపించినప్పుడు హార్మోను పరీక్షను సూచిస్తారు. హైపో థైరాయిడిజం ఉన్న వాళ్లలో టీ3, టీ4 ఎక్కువగా ఉంటాయి కాబట్టి ఆ గ్రంధి పనితీరు తగ్గించడానికి మందులు వాడతారు. అంటే సమస్యను బట్టి మందులుంటాయి. జీవక్రియల పనితీరు బాగుండాలంటే థైరాయిడ్ పనితీరులో సమతుల్యత సరిగ్గా ఉండాలి. నిర్లక్ష్యం చేస్తే నెలసరిలో మరీ ముందుగా లేదా మరీ ఆలస్యంగా రావొచ్చు. ఒక్కోసారి అసలు రాకపోవచ్చు కూడా. అలాగే అమ్మాయిలు పొడవు పెరగకపోవడం, విపరీతంగా బరువు పెరగడం జరుగుతుంది. నెలసరి అసలు మొదలుకాకపోవడం, పెళ్లయ్యాక గర్భం రాకపోవడం, ఒకవేళ వచ్చినా తరచూ ఏదో సమస్యలు చుట్టుముడుతుంటే తప్పనిసరిగా పరీక్ష చేయించుకోవాలి.

గర్భధారణ సమయంలో మొదటి మూడునెలల తరువాతే శిశువులోని థైరాయిడ్ గ్రంధి పనిచేయడం మొదలవుతుంది. దాంతో అప్పటివరకూ ఆ గర్భస్థ శిశువు తల్లిలోని థైరాయిడ్ గ్రంధిపైనే ఆధారపడి ఉంటుంది. కాబట్టి కాబోయే తల్లిలో ఆ సమస్య ఉందా లేదా అన్నది గుర్తించడానికి గర్భం దాల్చిన వెంటనే థైరాయిడ్ పరీక్ష చేయించుకోవాలి. తల్లికాని వారిలో ఈ హార్మోను టీఎస్‌హెచ్ స్థాయులు 5.5 వరకూ ఉండొచ్చు. గర్భిణుల్లో అయితే 2.5 నుంచి 3.0 వరకూ మాత్రమే టీఎస్‌హెచ్ స్థాయులు ఉండాలి. ఏ మాత్రం తేడా ఉన్నా డాక్టర్ సలహాతో మందులు వాడాలి. లేదంటే అది బిడ్డ మెదడు ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. ఉమ్మనీరు తగ్గడం లాంటి సమస్యలు ఉంటాయి. కొన్నిసార్లు బిడ్డ పుట్టడంతోనే హైపోథైరాయిడిజం సమస్య ఉండొచ్చు. కాబట్టి తల్లిలో ఆ సమస్య ఉందని తేలితే పాపాయి పుట్టిన వెంటనే పరీక్ష చేయించాలి. అలాగే ప్రసవమైన వారిలోనూ హైపోథైరాయిడిజం ఎక్కువగా కనిపిస్తుంది గనుక విపరీతంగా బరువు పెరుగుతున్నట్లు కనిపించినా, నెలసరిలో తేడా వచ్చినా తేలిగ్గా తీసుకోకుండా పరీక్ష చేయించుకోవాలి.

ఏ ఇబ్బందులేకుండా...

ఈ సమస్య ఏ వయసు వారిలోనయినా తలెత్తవచ్చు. ముఖ్యంగా హైపోథైరాయిడిజం జీవితాంతం కొనసాగవచ్చు కాబట్టి డాక్టర్ సలహాతో మందులు వాడాలి. హైపర్ ఉన్నవాళ్లు మందులు వాడితే తగ్గిపోతుంది. కానీ తగ్గిందని నిర్ధారించుకునేందుకు ఖచ్చితంగా మళ్లీ పరీక్ష చేయించుకోవాలి. కొన్నిసార్లు థైరాయిడ్ గ్రంధి వాస్తుంది. అది కొన్నిసార్లు క్యాన్సర్‌గా మారే అవకాశం ఉంది. అలాంటి తేడా కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకూడదు.

అయోడిన్ ఉన్న ఉప్పు వాడటం వలన ఈ సమస్యను చాలా వరకూ రాకుండా చూసుకోవచ్చు. సాధారణంగా పునరుత్పత్తి వయసులో ఉండే అమ్మాయిలు రోజుకు 150 మైక్రో గ్రాములూ... గర్భిణులూ, బాలింతలూ రోజుకి 250 మైక్రో గ్రాముల అయోడిన్ తీసుకోవాలి. అరటిపండ్లూ, క్యారెట్లు, కోడిగుడ్డు పచ్చసొన, వెల్లుల్లి, పాలకూర, ఉల్లిపాయలూ, బంగాళాదుంపలూ ఎక్కువగా తినడం వల్లా అయోడిన్ అందుతుంది.

థైరాయిడ్ హార్మోను పనితీరు సక్రమంగా ఉండేందుకు జింక్, రాగి లాంటి ఖనిజాల పాత్రా కీలకమే. జింక్ కోసం ఓట్‌మీల్, గింజలూ, చేపలూ, నట్స్ లాంటివి ఎంచుకోవాలి. రాగి పోషకాల కోసం గుడ్లు, వాల్‌నట్లు, ఎండుద్రాక్ష, చిక్కుడు జాతి గింజలను ఎంచుకోవచ్చు. కొన్ని పదార్థాలు థైరాయిడ్ హార్మోన్లపై ప్రభావం చూపుతాయి. అందుకే సమస్యను నిర్ధారించాక అలాంటివాటిని తగ్గించాలి. ముఖ్యంగా క్యాబేజీ, క్యాలిఫ్లవర్, బంగాళదుంపలు, ముల్లంగి, పాలిష్‌చేసిన బియ్యం, గోధుమలు, సోయా ఉత్పత్తులు, కాఫీ, కూల్‌డ్రింక్స్‌ని సాధ్యమైనంతవరకూ తక్కువగా తీసుకోవాలి.

ప్రతిరోజూ వ్యాయామం చేయడం వల్ల థైరాయిడ్ హార్మోను పనితీరు మెరుగవుతుంది. రోజూ కాసేపు నడవడం, డ్యాన్స్ ప్రాక్టీస్ చేయడం, ఏదయినా ఆట ఆడడం, యోగా చేయడం వంటి వాటికి ప్రాధాన్యమివ్వాలి. ఒత్తిడి కూడా థైరాయిడ్ హార్మోను పై ప్రభావం చూపుతుంది కాబట్టి దాన్ని అదుపులో ఉంచేందుకు ప్రయత్నించాలి. ప్రాణాయామం లాంటివి ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడిని పెంచే హార్మోన్లు అదుపులో ఉంటాయి.


* * *

# వేసవిలో శ్వాసకోశ వ్యాధులు



డా|| జి.పి విజ్ఞాన్ కుమార్
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
శ్వాసకోశ వ్యాధుల చికిత్స విభాగం
నారాయణ హాస్పిటల్

సంవత్సరంలో కొన్ని మాసాల్లోనే అధికంగా ప్రబలే శ్వాసకోశ వ్యాధులు రానురాను వేసవిలో కూడా రావడం ఇటీవలి కాలంలో కనిపిస్తున్నది. గత కొన్నేళ్ల నుంచి ఫిబ్రవరి, మార్చి, ఏప్రియల్ నెలల్లో కూడా వీటి బారినపడి ఇబ్బందులకు గురైన వారి సంఖ్య చాలా పెరిగింది. నిజానికి ఈ మాసాల్లో శ్వాసకోశ సంబంధమైన వ్యాధులు తగ్గుముఖం పట్టడం, ఆసుపత్రుల్లో చేరే వారి సంఖ్య కూడా గణనీయంగా తగ్గడం సర్వసాధారణం. అయితే ప్రస్తుతం కనిపిస్తున్న ఈ మార్పులకు వాతావరణంలో జరిగే ఒడుదుడుకులే కారణమని అనిపిస్తుంది. అకాల వర్షాలు పడటం, సముద్రంలో ఏర్పడే అల్పపీడనం వంటి మార్పుల వలన వాతావరణంలోని ఉష్ణోగ్రత, తేమ శాతాలతో పోలిస్తే ఒకరోజు ఉన్నట్లు మరొక రోజు ఉండటం లేదు. ఈ కారణంగా వాతావరణంలో ఉండే సూక్ష్మజీవులు (బాక్టీరియా, వైరస్) అధికమై వ్యాధులు వచ్చేలా చేస్తున్నాయి. వీటిలో ప్రధాన కారకాలు వైరస్‌లు, వైరస్‌లలో రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్, అడినో వైరస్, ఇన్‌ఫ్లూయెంజా వైరస్, బాక్టీరియా స్ట్రెప్టోకాకస్, హిమో-ఇన్‌ఫ్లూయెంజా ముఖ్యమైనవి.



Respiratory diseases in Summer . వేసవిలో శ్వాసకోశ వ్యాధులు

ప్రధానంగా ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌లు వాటిలో తరచుగా జరిగే జన్యుపరమైన మార్పుల వలన కొత్త తరహా వ్యాధులను కలిగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తాయి. వ్యాక్సిన్‌ల ద్వారా ఈ రకమైన వ్యాధులు ప్రబలకుండా చేసే అవకాశం ఉంది కానీ తరచుగా జరిగే జన్యుమార్పుల వలన వచ్చే కొత్త వైరస్‌లకు వ్యాక్సిన్‌లను తయారుచేసే నాటికి అవి మళ్లీ కొత్తరూపు దాలుస్తున్నాయి.

చలికాలం నుంచి వేసవి కాలంలోకి ప్రవేశిస్తున్నపుడు, వాతావరణంలోని వేడి గాలిని పీలిస్తే సున్నితంగా ఉండే శ్వాసనాళాలు, వాటి పైన ఉండే పొర (మ్యూకస్, సిలియా) కూడా దెబ్బతింటాయి. అలాగే ఎండ ప్రభావానికి గొంతు తడారిపోతున్నదని చల్లని నీళ్లు (ఐస్ వాటర్) తాగితే గొంతులోని సున్నితమైన పొరలు ఈ వేడి, చలి మార్పులు తట్టుకోలేక దెబ్బ తింటాయి. ఇలా దెబ్బతిన్న గొంతు, స్వరపేటిక, శ్వాసనాళాలలో వైరస్, బాక్టీరియా తేలికగా ప్రవేశించి, రక్తంలో చేరి వ్యాధులను కలుగచేస్తాయి. వీటి వలన జలుబు తోపాటు దగ్గు, గొంతునొప్పి, గొంతు తడిఆరిపోవడం, దగ్గులో కఫం, జ్వరం, ఆయాసం, ఛాతిలో నొప్పి తదితర సమస్యలు ఏర్పడతాయి. అడినోవైరస్‌తో వచ్చే వ్యాధి కారణంగా కళ్లకలకలు, గొంతులో బిళ్లలు (లిఫ్ నోడ్స్) తోపాటు ఒళ్లునొప్పులు, జ్వరం కూడా వస్తాయి. సాధారణంగా వారం రోజుల్లో తగ్గిపోయే ఈ వ్యాధి లక్షణాలు కొంతమందిలో ఈ వ్యాధి తీవ్రంగా మారడానికి కూడా ఈ వాతావరణ మార్పులే కారణం.

ఏం చేయాలి ?

ఈ వ్యాధులు అంటు వ్యాధులు గనుక వ్యాధిగ్రస్తులు దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు రుమాలును నోటికి అడ్డంగా పెట్టుకోవాలి, ఒకరి నుండి మరొకరికి చేతుల ద్వారా కూడా ఈ వ్యాధులు సోకవచ్చు, కనుక చేతులు శుభ్రపరచుకుంటూ ఉండాలి. దగ్గు, జ్వరం నాలుగైదు రోజుల్లో తగ్గకపోతే యాంటిబయాటిక్స్ వంటి మందులను వైద్యుల సలహా మేరకు వాడాల్సి ఉంటుంది.

## జనం నచ్చిన బాలింతలు మెచ్చిన మాతృసేవా పథకం



మాతృ సేవా పథకం ప్రారంభించిన 4 మాసాలలోనే జిల్లా నలుదిశలా వ్యాపించి ప్రసూతి సేవలకు ప్రముఖమైన హాస్పిటల్‌గా ప్రసిద్ధి చెందింది. అత్యంత ఖరీదైన ప్రసూతి వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక బాసటగా నిలిచింది. అనడంలో ఆశ్చర్యంలేదు.. ఇక్కడి వైద్యనిపుణులు అమ్మలా ఆదరిస్తూ.. ఆప్యాయంగా పలకరిస్తూ.. పేషెంట్ల శారీరక సమస్యలను తెలుసుకుంటూ వాటి నిర్మూలనకు తీసుకొనవలసిన జాగ్రత్తలు తెలియజేస్తారు. కుటుంబంలో ఒకరిగా ఆదరిస్తారు... కాబట్టే జిల్లాలోనే కాదు ఇతర ప్రాంతాలలోను మాతృసేవాపథకం అంటే అమ్మలా బాధ్యత తీసుకుంటుంది. తల్లి బిడ్డల సంరక్షణలో భాగస్వామిగా మారుతుంది. అనే బలమైన అభిప్రాయం ఏర్పడింది.

కొనసాగింపుగా నియోనెటాలజి విభాగం.. తల్లి, బిడ్డ సంరక్షణకు పెద్దపీటవేస్తూ పుట్టిన శిశువులకు ఎదురయ్యే అనేక సమస్యలను సమూలంగా నిర్మూలించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నియోనెటాలజి విభాగం ప్రారంభం.

అమ్మ కాబోతున్నట్లు ధృవీకరించబడ్డ నిమిషం ఆమెలో కించిత గర్వంతోపాటు చెప్పలేని ఆనందం, చెప్పరాని సంతోషం.. ఆ కుటుంబంలోనైతే పండుగ వాతావరణం. ఈ సంతోషం ఇలాగే కొనసాగాలంటే అనుక్షణం వారిపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా శిశువుల విషయంలో ఒక్కోసారి పరిస్థితి చేయిదాటవచ్చు. అలాంటి ఉపద్రవాన్ని ముందుగానే గుర్తించి దానిని సమర్థంగా ఎదుర్కొనేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో ఎన్.ఐ.సి.యు. (NICU) విభాగాన్ని ప్రారంభించింది.

ఈ విభాగం ద్వారా శిశు సంరక్షణ బాధ్యత కూడా పూర్తిగా తనదేనంటు చెప్పకనే చెబుతూ తల్లి బిడ్డలు క్షేమంగా తిరిగి వెళ్ళేలా సంపూర్ణ సహకారమందిస్తుంది.


NARAYANA Medical & Dental Colleges
Accredited by NAAC with Highest Grade 'A'

నారాయణ హాస్పిటల్స్
చింతారెడ్డిపాలెం, నెల్లూరు. ఫోన్: 0861-2355511




సమ్మర్ స్పెషల్ హెల్త్ చెకప్ ప్యాకేజి
(మే నెల 2వ తేది నుండి 31వ తేది వరకు మాత్రమే)

ఈ ప్యాకేజిలో చేయు పరీక్షలు

- హిమోగ్లోబిన్ శాతము
- టి.సి.
- డి.సి.
- ఇ.ఎస్.ఆర్
- ఆర్.బి.సి
- పి.సి.వి
- ఎమ్.సి.హెచ్
- ఫాస్టింగ్ ప్లాస్మా గ్లూకోజ్
- సెకండ్ అవర్ పోస్ట్ ప్రాండియల్ ప్లాస్మా గ్లూకోజ్
- ట్రైగ్లిజరైడ్స్
- కొలెస్ట్రాల్
- హెచ్.డి.యల్
- ఎల్.డి.యల్
- వి.ఎల్.డి.ఎల్
- ఎస్.జి.ఒ.టి
- చెస్ట్ ఎక్సరే
- అల్ట్రాసౌండ్ అబ్డామిన్
- బ్లడ్ యూరియా
- సిరమ్ క్రియాటినైన్
- సిరమ్ బిలిరుబిన్
- బ్లడ్ గ్రూప్
- యూరిక్ యాసిడ్
- కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్
- ఇ.సి.జి
- 2డి ఎకో
- మోకాళ్ళు ఎక్సరే (Both Knee)
- డెంటల్ ఓరల్ చెకప్
- ఫిజిషియన్ కన్సల్టేషన్
- కార్డియాలజి కన్సల్టేషన్
- ఆర్థోపెడిక్ కన్సల్టేషన్
- గైనకాలజి కన్సల్టేషన్ (ఫిమేల్)

సమ్మర్ స్పెషల్ చెకప్
రూ. ~~4,500/-~~ విలువ గల
ఈ పరీక్షలన్నీ కేవలం
రూ. 1600/- లకే

నారాయణ ఎమర్జెన్సీ కేర్ 24/7

అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి
7331168830, 7995088671

# పార్కిన్‌సన్ (నరముల) వ్యాధి నియంత్రణ నివారణ సూచనలు



Dr. N.S. SAMPATH KUMAR
Professor
Nurology
Narayana Hospital

పార్కిన్‌సన్ వ్యాధిని "పారాలైసిస్ ఎజిటాన్స్", "షేకింగ్ పాల్సీ" అని కూడా అంటారు. ఇది మెదడులోని నరాలు క్షీణించడం వలన లేదా చనిపోవడం వలన కలుగుతుంది. పార్కిన్‌సన్ వ్యాధి సోకిన వాళ్లకి మెదడులోని కణజాలలు క్రమ క్రమంగా క్షీణించి నశించడం వల్లే ఆ వ్యాధి గ్రస్తులు జీవచ్ఛవాలుగా మారిపోతారన దానికి క్యూబా అధినేత ఫైడల్ కాస్ట్రో ఒక సజీవమైన ఉదాహరణ.

లక్షణాలు: పార్కిన్‌సన్ వ్యాధి మెదడు పనితీరును మార్చేటువంటిది, కండరాల చురుకుదనం తగ్గిస్తుంది, వణుకు, బిగుసుకుపోవడం, మలిదశలో శరీరం అదుపు తప్పిపోవడం జరుగుతుంటాయి. కనురెప్పలు తక్కువగా కొట్టుకోవడం, మలబద్ధకం, మింగుడు కష్టమవడము, చొంగ కార్చడము, నడక, శరీరము బ్యాలెన్స్‌లో మార్పులు, ముఖంలో భావాలు పలకకపోవడము, కండరాల నొప్పులు మున్నగునవి.

ఇది ఏభైఏళ్ల వయసు తరువాత సాధారణంగా వస్తుంది. అరుదుగా పార్కిన్‌సన్ జబ్బు యుక్తవయసులో కూడా రావచ్చు, పిల్లల్లో అత్యంత అరుదు. స్త్రీ, పురుషులిద్దరికీ వస్తుంది. కొన్ని కుటుంబాలలో ఈ వ్యాధి వంశపారంపర్యం, చిన్న వయసులో ఈ వ్యాధి బారిన పడితే అది వంశ పారంపర్యమే అవుతుంది. ఇప్పటి వరకు పార్కిన్‌సన్ వ్యాధి సోకడానికి కారణమేమిటో వైద్య శాస్త్రవేత్తలకు కూడా అంతుచిక్కలేదు. కానీ ఇటీవల 'యూనివర్శిటీ ఆఫ్ [illegible] హెల్త్‌సైన్స్ సెంటర్' కి చెందిన పరిశోధకులు, 'న్యూరాన్స్' అనే మెదడులోని కణజాలాలు మరణించడం వల్లే పార్కిన్‌సన్ వ్యాధి [illegible] పోతుందని వెల్లడించారు. న్యూరాన్స్ నశించే ప్రక్రియను నివారించడంతో పార్కిన్‌సన్ వ్యాధి తగ్గు ముఖం పట్టిందని కూడా తెలుసుకున్నారు. ఇప్పటిదాకా శరీరం వణకడం, కంతులు పెరగడం, శరీర భాగాల చలనం మందగించడం, కండరాలు బిరుసెక్కడం, సంతులనం కోల్పోవడం వంటి లక్షణాలకి తాత్కాలికంగా చికిత్స జరపడానికి అలవాటు పడిన వైద్య నిపుణులకు మెదడులోని న్యూరాన్ కణాలని పునరుద్ధరించడం వలన పార్కిన్‌సన్ వ్యాధిని నివారించవచ్చునే కీలకమైన విషయం తెలిసిరావడం వినూత్న వైద్య ప్రక్రియలో విప్లవాత్మకమైన విషయమే.

జబ్బు వచ్చే విధానము : కండరాల కదలికకు నాడీకణాలు మెదడులో ఉత్పత్తి అయ్యే "డోపమైన్" రసాయనాలు ఉపయోగిస్తాయి. డోపమైన్ తయారు చేసే మెదడు కణాలు నెమ్మదిగా నశించినపుడు పార్కిన్‌సన్ వ్యాధి వస్తుంది. డోపమైన్ లేకుంటే మెదడులోని ఆ భాగం లోని కణాలు సక్రమంగా సందేశాలు పంపలేవు. దీనివలన కండరాలు పనిచేయవు. కాలముతో పాటు అవి మరింత దెబ్బతింటాయి. పార్కిన్‌సోనిజమ్ అనేది ఇతర అనారోగ్యాల వలన (సెకండరీ పార్కిన్‌సోనిజం అంటారు), లేదా కొన్ని మందుల వల్ల కూడా రావొచ్చును.

పరీక్షలు : ఖచ్చితమైన లేబొరేటరీ పరీక్షలంటూ ఏమీ లేవు, డోపమైన్ ఇచ్చి మనిషి యాక్టివిటీలో మార్పులు గమనించడము, బ్రెయిన్ స్కానింగ్, ఎంఆర్‌ఐ స్కానింగ్ వంటివి కొంతవరకూ ఉపయోగ పడును.

చికిత్స : చికిత్స చేయించకపోతే రోగము ముదిరి పూర్తిగా అశక్తుడై పోతాడు. న్యుమోనియా వలన ఎక్కువ మరణాలు సంభవిస్తాయి. ఎక్కువ మంది మందులకు స్పందిస్తారు. మందుల వలన రోగ లక్షణాలు ఏ మేరకు తగ్గుతాయి, ఎంతకాలం తగ్గిఉంటాయి అనేది రోగులందరిలో ఒకేలా ఉండదు.

ఇతర చికిత్సలు : కొందరికి మెదడులో ఆపరేషన్ చేయడము ద్వారా కొన్ని కణాలు తొలగించడము, మూల కణాల మార్పిడి, ప్రత్యేక భాగాలకు షాక్ ఇవ్వడము ద్వారా పార్కిన్‌సన్ వ్యాధి లక్షణాలను తగ్గించవచ్చును.

# నీ రీప్లేస్‌మెంట్ గురించిన అపోహలు - నిజాలు







Dr. BIJU RAVINDRAN
Joint Replacement Surgeon
Narayana Hospital

Dr. BLS KUMAR BABU
Joint Replacement Surgeon
Narayana Hospital

Dr. GANESH KUMAR REDDY
Joint Replacement Surgeon
Narayana Hospital

అపోహ : మధుమేహం, హైబీపి ఉన్న రోగులు నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకోకూడదు.

నిజం : ఇది వాస్తవం కాదు, అవి గనుక నియంత్రణలో ఉంటే మధుమేహం, హైబీపి ఉన్న రోగులకు కూడా నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయవచ్చు.

అపోహ : నీ రీప్లేస్‌మెంట్ తరువాత మోకాలు వంగడం లేదు.

నిజం : ఇది పూర్తిగా అసత్యం మోకాలు వంగడం అనేది సర్జరీ నాణ్యం, పోస్ట్ ఆపరేటివ్ రిహాబిలిటేషన్‌పై ఆధారపడి ఉంటుంది. ఆపరేషన్ అనంతరం ఫిజియోథెరపీని పేషంట్ తీసుకోవడం పై ఇది ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఆపరేషన్ అనంతరం మోకాలి సరళత్వం(ఫ్లెక్సియన్ – వంగడం) అనేది ఆపరేషన్‌కు ముందు 110 డిగ్రీల సరళత్వం పొందే అవకాశం ఉంది. చాలా మంది పేషంట్లు గతంలో తాము కలిగి ఉన్న సరళత్వం కంటే ఎక్కువగా సరళత్వాన్ని పొందిన దాఖలాలు ఉన్నాయి.





అపోహ : నీ రీప్లేస్‌మెంట్ అనంతరం నమాజు లేదా పూజ చేసుకోవడం సాధ్యం కాదు.

నిజం : నేలపై కూర్చొని ప్రార్థన చేసుకునేందుకు కట్టుబడి ఉండే వారు ఆ విధంగా చేసుకోవడం సాధ్యమే. సురక్షిత ఎత్తులో వంపు వీలయ్యే విధంగా సర్జన్ నిర్దిష్ట ఎత్తు గల ఫ్లెక్స్ ఇంప్లాంట్స్‌ను నిర్ణయించే అవకాశం ఉంది. ఆ విధంగా నేలపై కూర్చొని నమాజు లేదా పూజ చేసుకోవచ్చు.

అపోహ : వృద్ధులైన పేషంట్లలో నీ రీప్లేస్‌మెంట్ అనేది సరైన సలహా కాదు.

నిజం : పలు భారతీయ కుటుంబాల్లో ఉన్న అపోహ ఇది. పేషంట్ గనుక ఆరోగ్యంగా ఉంటే 55–85 ఏళ్ల వయస్సు వారికి ఈ సర్జరీకి ఎంతో అనువైంది.

అపోహ : యువ పేషంట్లలో నీరీప్లేస్‌మెంట్ సర్జరీ సూచించతగినది కాదు.

నిజం : ఇందులో కొంత మేరకు నిజం ఉన్నప్పటికీ అది పేషంట్ ఎలాంటి పరిస్థితిలో బాధపడుతున్నాడు అనేదానిపై ఆధారపడి ఉంటుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌లో, కీలు తీవ్రమైన నొప్పి కలుగచేస్తున్నపుడు మాత్రం నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ సిఫారసు చేయదమైనది. ఆస్టియో ఆర్థరైటిస్‌తో బాధపడే యువ పేషంట్లకు అస్టియోఅటమి లేదా పార్షియల్ నీ రీప్లేస్‌మెంట్ సూచించవచ్చు. ఈ అంశంపై గల ఆప్షన్ (ఎంపిక అవకాశాలు) గురించి అనుభవజ్ఞుడైన సర్జన్‌తో చర్చించండి.

అపోహ : నీ రీప్లేస్‌మెంట్ 10 ఏళ్లకు మించి ఉండవు.

నిజం : ఇది అవాస్తవం. 10 ఏళ్ల వద్ద నీ రీప్లేస్‌మెంట్ అరిగిపోయే అవకాశం ఉంది. అంటే దాని అర్థం వారి తదుపరి జీవితంలో రివిజన్ సర్జరీ అవసరం కావచ్చు. అలాంటి సమస్యలు ఎదురైతే వాటిని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంటుంది.

అపోహ : హై–ఫ్లెక్స్ నీ రీప్లేస్‌మెంట్ మరింత మెరుగైన కదలికలను అందిస్తుంది.

నిజం : ఇది వాస్తవం కాదు. పేషంట్లో, అనుభవం లేని సర్జన్లో ఉండే అతి ముఖ్యమైన అపోహ ఇది. ప్రామాణిక టోటల్ నీ రీప్లేస్‌మెంట్‌తో పోలిస్తే హైఫ్లెక్స్ గణనీయ ప్రయోజనం కనబర్చగలదని ఏ అధ్యయనంలోనూ వెల్లడి కాలేదు. హైఫ్లెక్స్ నీ రీప్లేస్‌మెంట్ సురక్షిత లోతైన ఫ్లెక్స్‌కు వీలు కల్పిస్తాయి. అంటే ఒక వ్యక్తి నేలపై కూర్చోవాలన్నా స్క్వాట్ చేయాలన్నా కూడా అలా చేయడం సురక్షితమే అవుతుంది. అయినప్పటికి ప్రామాణిక టోటల్ నీ రీప్లేస్‌మెంట్‌తో పోలిస్తే అవి దీర్ఘకాలం మన్నుతాయనేదానికి లేదా మరింత మెరుగైన కదలికల శ్రేణిని అందిస్తుంది అనేదానికి ఎలాంటి ఆధారం లేదు. ఖరీదైన ప్యాకేజీలను అందించే వాటితో పోలిస్తే అసుపత్రులు అందించే చౌక నీ రీప్లేస్‌మెంట్ కూడా అంతే బాగా పనిచేస్తాయి.

నిజం : కొన్ని సందర్భాలలో ఇది నిజమే అయినప్పటికి అన్నింటి కంటే ముఖ్యమైనది సర్జన్‌ను, ఇంప్లాంట్‌ను ఎంచుకోవడం. సరిగా చేయని నీ రీప్లేస్‌మెంట్ బాధాకరంగా ఉండి తొందర్లోనే విఫలమై, చక్కటి ఆపరేషన్ ప్రక్రియకు చెడ్డపేరు తీసుకువస్తుంది. కొన్ని రకాల కంపెనీలు చక్కటి విశ్వసనీయమైన ఇంప్లాంట్స్‌ను అందిస్తాయి. మీకు ఎలాంటి ఇంప్లాంట్ అవసరమో మీ సర్జన్ నిర్ణయించగలుగుతారు.

అపోహ : పార్షియల్ నీ రీప్లేస్‌మెంట్ కంటే టోటల్ నీ రీప్లేస్‌మెంట్ మెరుగైంది.

నిజం : పార్షియల్ నీ రీప్లేస్‌మెంట్ యొక్క ప్రయోజనం ఏమిటంటే అది సహజ కీలుతో దాంతో పాటే లిమేట్స్‌ను చాలా వరకు అలాగే ఉంచుతుంది. టోటల్ నీ రీప్లేస్‌మెంట్‌తో పోలిస్తే అది మరింత సహజమైందన్న భావనను కలిగిస్తుంది. పార్షయల్ నీ రీప్లేస్‌మెంట్ మరింత చిన్న కోతతో జరుగుతుంది. వేగంగా కోలుకుంటారు. ఈ టెక్నిక్‌లో బాగా అనుభవజ్ఞుడైన సర్జన్‌చే నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ జరిగితే అది అత్యుత్తమంగా ఉంటుంది.

అపోహ : కంప్యూటర్ నావిగేటెడ్ నీ మెరుగైన ఫలితాన్ని అందిస్తుంది.

నిజం : కంప్యూటర్ నావిగేటెడ్ నీ రీప్లేస్‌మెంట్ కొంతమేరకు మెరుగైన ఓవరాల్ అలైన్‌మెంట్‌ను అందిస్తుందని అంతా అంగీకరిస్తున్నప్పటికీ, అది మొత్తం మీద ఫలితాన్ని మెరుగుపరుస్తుందనేందుకు ఆధారాలేవి లేవు.

అపోహ : నీ రీప్లేస్‌మెంట్ అనంతరం డ్రైవింగ్ సాధ్యం కాదు.

నిజం : ఇది పూర్తిగా అపోహ మాత్రమే నీ రీప్లేస్‌మెంట్ అనంతరం డ్రైవింగ్ ఎంతో తేలిక అవుతుంది. చాలా మంది పేషంట్లు సర్జరీ జరిగిన 6–8 వారాల్లో డ్రైవింగ్ చేయడం ప్రారంభించారు.

అపోహ : నీ రీప్లేస్‌మెంట్ తరువాత ఆటలు ఆడటం సాధ్యం కాదు.

నిజం : ఫుట్‌బాల్, హాకీ, లాంటి ఇంపాక్ట్ స్పోర్ట్స్ ఆడటం వీలుపడదు. పార్షియల్ నీ రీప్లేస్‌మెంట్స్‌తో ఎంతో మంది పేషంట్లు టేబుల్ టెన్నిస్, టెన్నిస్, బ్యాడ్మింటన్ లాంటి ఆటలాడటం ప్రారంభించారు.

టోటల్ నీ రీప్లేస్‌మెంట్ సాధారణంగా పైన పేర్కొన్న ఆటలకు దూరంగా ఉండడాన్ని సూచిస్తున్నప్పటికి ఎన్నో యూరోపియన్ దేశాల్లో చాలా మంది స్కీయింగ్, సైక్లింగ్, గోల్ఫింగ్, హైకింగ్ లాంటివి చేస్తుంటారు.







# వైద్య ఆచార్య



పేరు : డా॥ బి. రామకృష్ణా రావు

స్వస్థలం : ద్రాక్షారామం
తూర్పుగోదావరి జిల్లా

ఎంబీబీఎస్ : ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్ (1983)

ఎం.డి : గాంధీ మెడికల్ కాలేజి, హైదరాబాద్ (1988)

డి.ఎన్.బి : నేషనల్ బోర్డ్, న్యూఢిల్లీ (1992)

అవార్డులు : ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్ జిల్లాలోని MGM ప్రభుత్వ ఆసుపత్రిలో అందించిన ఉత్తమ సేవలకుగాను అగస్టు 15వ తేది 2009వ సంవత్సరంలో ప్రభుత్వంచే అవార్డు ప్రదానం.

ప్రత్యేకతలు : క్రాస్ సెక్షనల్ బాడీ ఇమేజింగ్ (సీటీ & ఎంఆర్ఐ)

అనుభవం : రెసిడెంట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, హైదరాబాదులోని ఉస్మానియా మెడికల్ కాలేజిలో ప్రొఫెసర్ & హెడ్.ఒ.డి. గా 2013 నుండి 2016 వరకు మరియు రేడియాలజి విభాగమునందు 32 సంవత్సరముల అనుభవం

ప్రస్తుతం : రేడియాలజి విభాగం నందు ప్రొఫెసర్‌గా నారాయణ మెడికల్ కాలేజి ఆసుపత్రి, నెల్లూరులో.

ప్రసంగం : పలు జాతీయ, రాష్ట్రీయ సదస్సులలో

సభ్యత్వం : IMA, IRIA, IFUMBలలో జీవితకాల సభ్యులు.

నినాదం : "ఉత్తమ బోధనతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు"

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు

NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



పడకలు : 1,440 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 అపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
బసియూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

## స్పెషాలిటీ విభాగాలు

- సాధారణ వ్యాధులు
- శస్త్ర చికిత్సలు
- కీళ్ళు, ఎముకల చికిత్స
- అత్యవసర చికిత్స
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
- చిన్నపిల్లల వ్యాధులు
- కంటి వ్యాధులు
- శ్వాసకోశవ్యాధులు
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
- చర్మవ్యాధులు
- మానసిక వ్యాధులు
- దంత వ్యాధులు
- రేడియాలజి
- అనస్థీషియా

## సూపర్ స్పెషాలిటీ విభాగాలు

- గుండె సంబంధిత వ్యాధులు
- గుండె శస్త్రచికిత్సలు
- మెదడు నరాల చికిత్సలు
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
- కిడ్నీ వ్యాధులు
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
- ఎండో క్రైనాలజి
- ఉదరకోశ వ్యాధులు
- ఉదరకోశ శస్త్రచికిత్సలు
- ప్లాస్టిక్ సర్జరి
- నియోనేటాలజి

సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ విజయమోహన్ రెడ్డి చెన్నా రెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
డా॥ శ్రీరామ్ సతీష్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ కె.ఎస్.వి.కె. సుబ్బారావు (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్)
డా॥ డి. రామ్మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి. హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)